# చేతిపని నైపుణ్యానికి సూచనలు- కథానాయకుడు

నమ్మకమున్న కథానాయకులు, 2వ విభాగము

# సామ్సన్ యొక్క కథ

సామ్సన్ యొక్క జీవితపు సంఘటనలను విభిన్న భాగాలుగా విభజించి కథలుగా చెప్పడం ద్వారా పిల్లలు ఆనందిస్తారు.

### కావలసిన వస్తువులు





- ఒక చేతిపని నమూనా
- రంగులు (రంగు రంగుల బలపాలు, కలములు మొదలైనవి)
- జిగురు
- పానీయములు త్రాగటానికి ఉపయోగించు పాలిమరు గొట్టము
- గుండు సూది (కాగితపు బొత్తా)
- కత్తెర

### సూచనలు

1. చేతిపని నమూనాను పెద్ద గీతల వెంట కత్తిరించండి మరియు చిత్రాలకు రంగు వేయండి.
2. కాగితం యొక్క రెండు వృత్తాల మధ్యలో, గుండుసూది చొప్పించడానికి ఒక చిన్న రంధ్రం చేయండి. పూర్తి వృత్తం అడుగునకు వెళుతుంది మరియు ఒక వైపు కనిపించని వృత్తం కింద ఉన్న చిత్రాలను చూడటానికి వీలుగా పై వైపుకు వెళుతుంది.
3. పాలిమరు గొట్టమును మూడు ముక్కలుగా కత్తిరించండి. ఒకటి సామ్సను కళ్లమీద అంటించండి మరియు మిగత రెండు పై వృత్తం పైనున్న "సామ్సన్ " అనే పదం మీద అంటించండి.
4. అదనపు కళ్ళను కత్తిరించండి మరియు "సామ్సన్" అని పేరు పెట్టి, వాటిని పాలిమరు గొట్టముల మీద 3-D ప్రభావం ఇచ్చేట్టుగా అతికించండి.

ఇప్పుడు, దీనిని మీరు సామ్సన్ కథను చెప్పడానికి ఉపయోగించవచ్చు!

# రాజ కిరీటం



### కావలసిన వస్తువులు

- ప్రతి పిల్లవాడి కొరకు కిరీటపు నమూనా
- రంగు కాగితంతో 4 పెద్ద వజ్రపు ఆకారాలు

- వేరు వేరు రంగు కాగితాలతో నాలుగు చిన్న వజ్రపు ఆకారాలు
- రంగులు (రంగు రంగుల బలపాలు, కలములు మొదలైనవి)
- జిగురు
- రిబ్బను లేదా తాడు.
- మెరిసే సీక్విన్సు



### సూచనలు

1. కిరీటాన్ని మీకు ఇష్టమైన రంగులతో రంగులు వేయండి.
2. కిరీటపు నమూనాను కత్తిరించండి మరియు రిబ్బను కొరకు రెండు చివర్లలో రంధ్రాలు చేయండి.
3. కిరీటం మీద బిందువులుగా ఉన్న రంధ్రాలపై మెరిసే సీక్విన్సులను అతికించండి.
4. నిలువు వరుసల మధ్య పెద్ద కాగితపు వజ్రాలను అతికించండి. కిరీటంపై ఆభరణాలను సూచించనట్లుగా కాగితపు పెద్ద వజ్రాలపైన చిన్న కాగితపు వజ్రాలను అతికించండి.
5. కిరీటం చివర్లలో కట్టబడిన రిబ్బను లేదా తాడుని, పిల్లవాడి తలపై కట్టడానికి ఉపయోగించండి.
   కిరీటం ధరించడానికి సిద్ధంగా ఉంది! మీరు రాజులైనా సాలు, దావీదు లేదా సొలొమోను ఏ కథ కోసమైన  మీరు ఆ కిరీటాన్ని ఉపయోగించేయవచ్చు.

## యేసే మార్గము (తలుపు యొక్క హ్యాంగరు)

ఈ సరదా హ్యాంగర్‌తో పిల్లలు ఇంటి తలుపులు లేదా వారి ఇంటిలోని ఏదైనా భాగాన్ని అలంకరించి ఆనందిస్తారు.



### కావలసిన వస్తువులు

- 1 హ్యాంగరు నమూనా
- తెల్లటి కాగితం లేదా నూరగతో చేసిన 3 తెల్లటి మేఘాలు
- గోదుమ రంగు కాగితంతో లేదా నూరుగుతో చేసిన 2 చెట్ల కొమ్మలు
- ఆకుపచ్చ కాగితంతో లేదా నూరుగుతో చేసిన 2 చెట్టు మొదళ్ళు
- గోధుమ రంగు కాగితంతో లేదా నూరుగుతో చేసిన 8 బండరాళ్లు
- రంగులు (రంగు రంగుల బలపాలు, కలములు మొదలైనవి)
- కత్తెర
- జిగురు

## సూచనలు

1. హ్యాంగరు నమూనాను, బయటి రేఖల వెంట కత్తిరించండి. వృత్తమును పైనుంచి కత్తిరించడం మర్చిపోకండి.
2. ఆ దృశ్యాన్ని మీ ఇష్టమైన రంగులలతో రంగులు వేయండి.
3. యేసు చిత్రానికి సమీపంలో ఉన్న ఆకాశపు ప్రదేశంలో కాగితం లేదా నూరగలతో చేసిన తెల్లటి మేఘాలను అతికించండి.
4. మార్గంలో బండరాళ్లను అతికించండి.
5. చివరగా, నడిచే మార్గం వెంట చెట్ల కొమ్మలు మరియు చెట్ల మొదళ్లను అతికించండి.

ఇప్పుడు, ఆ హ్యాంగరు నమూనా ఇంటికి తీసుకెళ్లి ఒక తలుపు యొక్క పిడికి లేదా ఇంట్లో వేలాడదీయడానికి సిద్ధంగా ఉంది!